

# కవిత అరెస్ట్ ప్రజాస్వామీకం

**నారాయణపేట టౌన్ జులై 2 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టు ప్రజాస్వామికమని నారాయణపేట జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఉప్పల్ బాగాయత్ భూ పోరాటంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారిణి కవిత అక్కను అక్రమంగా అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఉద్యమాలను అక్రమ అరెస్టులతో అణచివేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలాల కేటాయింపు సహా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కవిత అక్కను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, ఉద్యమకారులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపడం ఎవరి వల్లా కాదని, ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ నాయకులు మార్కెట్ రవికుమార్, మద్దూరు మండల నాయకులు వంచర్ల మాధవ్ పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లలో కాసుల దందా

- తల్లిదండ్రులకు ఒత్తిడి చేసి ఎంత దొరికితే అంత వసూల్
- మేము చెప్పిన చోటనే పుస్తకాలు తేవాలి లేదంటే పుస్తకాలు చేంజ్ అవుతాయి.
- ఏ పాఠశాలకు సంబంధించిన ఆ పాఠశాల బుక్కులు వేరువేరు.
- ప్రభుత్వ పుస్తకాలకు అదనంగా భారీగా ప్రవేట్ బుక్స్.
- పుస్తకాలు కొంటె రసీదులు ఇవ్వరు,

**నారాయణఖేడ్ జులై 01(వుదయం)**

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ప్రవేట్ పాఠశాలలు బయట బోదులు చూస్తే ఆకర్షణీయంగా కనిపించిన లోపల సౌకర్యాలు అంతంత మాత్రమే కనిపిస్తున్నాయి. ఫీజులు ఫుల్లు చదువు నీళ్లు నిలదీస్తే ఇద్దరి చదువు కోలేరా అంటూ యజమాన్య ప్రశ్నలు మండలంలో కొన్ని ప్రైవేట్ స్కూళ్లను చూస్తుంటే ఫీజులు ఫుల్లు చదువులు నిల్లు అన్న చెందానంగా తయారయ్యాయి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేaయాల్సిన ఈ పాఠశాలలో సంపాదననే ధేయంగా అడుగులు వేస్తున్నాయి. సంవత్సరానికి ఒకసారి 20 నుంచి 30% ఫీజులు పెంచుతూ బ్రాండ్ క్రియేట్ చేసి ఆ తర్వాత ఖజానా నిప్పుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. కొత్త విద్య సంవత్సరం ప్రారంభం కానుండడంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలపై కాస్త శ్రద్ధ పెట్టండి అని అడిగితే చాలు యజమాన్యాలు ప్రిన్సిపాల్ లు తల్లిదండ్రులకి ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు మీ ఇంట్లో ఇద్దరు ఉంటే చదివించుకోరా అనే మాట్లాడడం గమనార్ధంగా మారింది.



**మేం చెప్పిన చోటే పుస్తకాలు కొనాలి.**

ప్రైవేట్ స్కూళ్లలో ఇప్పటివరకు సగానికి సగం విద్యార్థులు పుస్తకాలు కొనుగోలు చేశారు అయితే ఈ ప్రైవేట్ పుస్తకాల విక్రయాల్లో స్కూలు యజమానులు ఎక్కడ లెక్క పత్రం కనిపించకుండా జాగ్రత్త పడుతున్నాయి చాలా స్కూళ్లలో పుస్తకాలకు నగదు మాత్రమే స్వీకరిస్తున్నారు ఆన్లైన్ చెల్లింపులకు అవకాశం ఇవ్వడం లేదు. పుస్తకాలు కొనుగోలు సంబంధించిన బిల్లులు రసీదులు కూడా ఇవ్వడం లేదు దీంతో ఈ వ్యాపారం గుర్తుగా చేస్తున్నట్లు స్వస్థమవుతోంది ఈ పుస్తకాల విక్రయాలపై ప్రభుత్వానికి పన్నులను కూడా చెల్లించలేదని అనుమానాలు ఉన్నాయి. పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో నిర్లక్ష్యం చేస్తూ ఫీజులను వసూలు చేస్తూన్నారు. గతంలో కొన్ని ప్రైవేట్ స్కూల్ లు సెలవు దినాల్లో కూడా పాఠశాలలు బోధించిన అక్కడి వైపు ఎంఈఓ లు కన్నీటి చూడ లేదని ఆరోపణలు ఉన్నాయి. పలు విద్యాసంస్థల్లో మాత్రం విద్యార్థుల నుంచి అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నప్పటికీ విద్యాశాఖ ఇప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నిరంతరం చేయాలని ఫీజుల కోసం ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రవేట్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.

**ఆరెండ్ల శబ్దంతో**

**చదువు నేర్చుకునేది ఎలా.**

మెయిన్ రోడ్లకు పక్కనే ప్రైవేట్ పాఠశాలలు కొన్ని పాఠశాలలు పాఠాలు బోధిస్తున్న క్రమంలో రూలపై వెళ్తున్న వాహనాలు ఆరాళ్లతో పిల్లలు సతమతమవుతున్నారు. కనీసం పాఠశాలలు రోడ్లకు కనీస దూరం లేకుండా పిల్లలు పాఠశాలలు వదినా సమయాల్లో రోడ్లపై వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగే ప్రమాదం ఉన్న పోనీలే జరిగినప్పుడు చూసుకుందాం అనే క్రమంలో పాఠశాల యజమానులు ఉన్నట్టు కనిపిస్తుంది. ఒక పాఠశాల ఏకంగా మేకల బజారులోనే కొనసాగిస్తున్నారు. మంగళవారం వస్తే చాలు ఆ పాఠశాల చుట్టూ మేకలు అనుకుంటాయి అయినా పాఠాలు అలాగే బోధిస్తూ కాలం గడుపుతున్నారు కానీ పాఠశాలను మార్చడం లేదు ఇది నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ప్రవేట్ పాఠశాలల పరిస్థితి. ఇక్కడికి ఏ విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు ఏ పాఠశాలను పర్యవేక్షించిన దాఖలు లేవని చెప్పవచ్చు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రవేట్ పాఠశాలలో మౌలిక వసతుల తో పాటు విశాలమైన పాఠశాలన్ని కలిగి ఉండే విధంగా చూడాలని పలువురు విద్యార్థి విద్యార్థినీలు యొక్క తల్లిదండ్రులు కోరుతున్నారు.



# అన్నా సాగర్ లో లేబర్ కార్డుల పంపిణీ

- వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం

**నారాయణపేట జులై 2 (వుదయం ప్రతినిధి)**

దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో అర్హులైన అసంఘటిత రంగ కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని 5వ వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణం, వ్యవసాయ కూలీలు, హమాలీలు, మేస్త్రీలు, పెయింటర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, వెల్డర్లు తదితర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే ప్రమాద బీమా, మరణానంతర ఆర్థిక సహాయం, విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు, వివాహ సహాయం తదితర సంక్షేమ పథకాల లబ్ధిని పొందవచ్చని తెలిపారు. ఇంకా లేబర్ కార్డు పొందని అర్హులైన కార్మికులు అవసరమైన పత్రాలతో వెంటనే నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చింతల్ ఘట్ గ్రామంలో ఐదు లక్షల తో సిసి డ్రైన్ పనులు మంజూరు



**కోహీర్ జులై 2 (వుదయం ప్రతినిధి )**

కోహీర్ మండలం పరిధిలోని చింతల్ గట్టు గ్రామంలో ఎం ఎన్ ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా ఆ గ్రామానికి ఐదు లక్షలు మంజూరు అయినాయి ఈ పనులకు సర్పంచ్ విద్యాసాగర్ శంకుస్థాపన చేశారు దీని ద్వారా గ్రామంలోని సిసి డ్రైన్ కాలువలు కట్టుకోవడానికి అవకాశం ఉన్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కోహీర్ కాంగ్రెస్ పార్టీ సువర్ణ మల్లన్న పాటిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇక్బాల్ సుధీర్ కుమార్ ఉపసర్పంచ్ ఖలీల్ మెంబర్ రత్నయ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు యాదయ్య బసవరాజ్ జగదీష్ శ్రీశైలం విజయ్ యూనిస్ చాంద్ పాషా సరస్వతి టీ బసవరాజ్ సుల్తాన్ లోకనాథ్ యాదయ్య గోపాల్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

# మోసపూరిత జోకులు జోకుతున్న కొనుగోలుదారులు



- గుండ్లపల్లి సర్పంచ్ మమత నర్సింలు.....

**వుదయం న్యూస్ శివ్వంపేట జులై 2.....**

మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి లో ఓ పాత ఇనుప సామాన్ కొనుగోలుదారుడు ధర్మారం కు చెందిన నవీన్ పాత ఇంపాసామాన్ కొంటూ ప్రజల దగ్గర తీసుకునే పాత ఇనుప సామాను కాంట పెట్టే సమయంలో రిమోట్ కు కనెక్ట్ కలిపి 20 కిలోలు వేటున్న సామాను 10 కిలోలు చూపించడం రిమోట్ తో బ్లాక్మెయిల్ చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారు చేసే దోపిడితనాన్ని ప్రజలు తెలుసుకోవాలని గుండ్లపల్లి సర్పంచ్ మమత నర్సింలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పార్ట్‌టైం టీచర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి, జులై 2:--వుదయం.**

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TGSWREIS) సంగారెడ్డి జిల్లా పరిధిలోని 12 గురుకుల పాఠశాలలు/ కళాశాలల్లో పార్ట్‌టైం టీచర్ల నియామకానికి అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి. కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని చిట్కుల్, ఇస్నాపూర్, ఆందోల్, రంజోల్, రాయికోడ్ బాలికల గురుకుల పాఠశాలలు, అంబేద్కర్ కళాశాల, హత్నూర, కొండాపూర్, నారాయణఖేడ్, నల్లవాగు, సింగూర్, న్యాల్కల్ బాలుర గురుకుల పాఠశాలల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.జూనియర్ లెక్చరర్ (JL), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (PGT), ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (TGT), స్పెషల్ టీచర్ పోస్టులకు సంబంధిత నిబంధనల ప్రకారం నిర్దేశించిన విద్యార్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.

అర్హులైన అభ్యర్థులు జులై 7, 2026 సాయంత్రం 4.00 గంటలలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.అభ్యర్థుల డెమో తరగతులు జులై 8, 2026 ఉదయం 10.00 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం, చిట్కుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, అన్ని విద్యా ధ్రువపత్రాలు, అనుభవ ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

పార్ట్‌టైం ఉపాధ్యాయులకు నెలవారీ గౌరవ వేతనంగా జూనియర్ లెక్చరర్‌కు రూ.23,400, PGT/TGTల కు రూ.18,200, స్పెషల్ టీచర్లకు రూ.14,200 చెల్లించనున్నట్లు వెల్లడించారు.అన్ని నియామకాల విషయంలో సంస్థ నిర్ణయమే తుది నిర్ణయం అని, అవసరమైతే నియామక ప్రక్రియలో మార్పులు చేసే హక్కు సంస్థకు ఉంటుందని స్పష్టం చేశారు.

మరిన్ని వివరాల కోసం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం, చిట్కుల్ ను నేరుగా గాని, ఫోన్ నెంబర్ 97045 50253 లోగాని సంప్రదించ వచ్చని జిల్లా సమన్వయ అధికారి సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం



**మరికల్ జులై 2 (వు దయం ప్రతినిధి)**

మరికల్ మండల కేంద్ర పరిధిలోని గురువారం పెద్ద చింతకుంట పల్లె గడ్డ గ్రామాలలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణికా రెడ్డి మరియు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించారు దేవమ్మ వెంకటన్న పల్లె గడ్డ కుంట కొమ్ము కొండమ్మ ప్రారంభించారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఊరిలో పేదలకు ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ అందజేస్తుందని నిరుపేదలన్నిందరు ఇండ్లు నిర్మించుకోవడానికి సహకరిస్తుందని మరియు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిసి కుంట సర్పంచ్ తిరుపతమ్మ పల్లె గడ్డ సర్పంచ్ లక్ష్మీ రాయుడు వెంకటపాలెం సర్పంచ్ విజయ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డివెలు వీరన్న పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ తాటికొండ అంజన్న మరియు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిస్లరీ యాజమాన్యం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- చలో జాయింట్ లేబర్ కమిషనర్ సందర్భంగా బిస్లరీ కార్మికుల భారీ ధర్నా

**సంగారెడ్డి వుదయం**




సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకున్నారనే కక్షతో యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు జేసీఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జేసీఎల్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు.

**ఈ ధర్నాకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని ప్రసంగించారు.**

చుక్క రాములు మాట్లాడుతూ చాలా ముఖ్యమైన సమస్య మీద కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ఉన్నప్పుడే, ఇంకా అది రద్దయి లేబర్ కోడ్స్ వచ్చినప్పటికీ, ఆ చట్టం ప్రకారమే కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వమే అవకాశం ఇచ్చి, లేబర్ డిపార్ట్మెంట్ చట్టబద్ధంగా యూనియన్ పెట్టుకోవచ్చని చెప్పి సర్టిఫికెట్ కూడా ఇచ్చిందన్నారు.

యాజమాన్యానికి తాము చట్ట ప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకున్నామని, కంపెనీలో ఏమైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా చర్చించుకుందామని ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేశామని అన్నారు. అయితే యాజమాన్యం యూనియన్‌ను గుర్తించకుండా, సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐదుగురు కార్మికులను పని లేదనే పేరుతో ఇతర ప్లాంట్లకు బదిలీ చేస్తామని చెప్పి అకారణంగా చర్యలు తీసుకుందని ఆరోపించారు.

గతంలో ఇలాంటి బదిలీల ఆనవాయితీ ఏదీ లేదని, దేశవ్యాప్తంగా 120 కంపెనీలు ఉన్నా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి కార్మికులను బదిలీ చేసే పద్ధతి లేదని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో నివసిస్తూ అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణం లేకుండా బదిలీ చేయడం వెనుక సమాధానం లేదన్నారు.

ఈ బదిలీలను నిలిపివేయాలని సంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు వినతిపత్రాలు అందజేశామని, అక్కడ ఆందోళనలు నిర్వహించామని, కలెక్టర్‌తో పాటు అధికారులకు పలుమార్లు సమస్య వివరించినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఇక మార్గం లేక కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగారని, ఇప్పటికే 22 రోజులుగా సమ్మెలో ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ యాజమాన్యం కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తూ, మంచి నీటి వ్యాపారం చేస్తూనే యూనియన్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

దేశంలో తమ కంపెనీల్లో ఎక్కడా యూనియన్ లేదని, ఇక్కడ కూడా యూనియన్ ఉండదని, గుర్తించబోమని, రద్దు చేస్తామని యాజమాన్యం చెప్పడం కార్మిక చట్టాల ప్రకారం నేరమని, ఇది అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ అని అన్నారు.డిప్యూటీ కమిషనర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర కార్యాలయానికి వచ్చామని, లేబర్ కమిషనర్ స్వయంగా జోక్యం చేసుకుని యాజమాన్యాన్ని పిలిపించి సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ మాట్లాడుతూ బిస్లరీ కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని. కార్మికులకు అండగా సిఐటియు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిస్లరీ యూనియన్ అధ్యక్షులు అతిమేల మానిక్ జిల్లా కమిటీ సభ్యులు రాజు సుధాకర్ నాయకులు తలారి శ్రీనివాస్ మల్లేష్ విట్టల్ బిస్లరీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి నాయకులు నాగరాజు నవీన్ అజయ్ ప్రవీణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిది



- పేదలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి జులై 2**

ముఖ్యమంత్రి సహాయ నిధితో సీఎం రేవంత్ రెడ్డి పేదల కన్నీటిని తుడుస్తున్నాడన్నారు టీపీసీసీ స్టేట్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్. గురువారం రోజు మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులైన దుద్దెడ గ్రామానికి చెందిన పల్లె వినోద కు 60,000, కొండపాక గ్రామానికి చెందిన బుద్ధి మండేయ్యకు 17,000 జంజిరపు నరసింహులుకు 9,500 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు విజయ్ కుమార్. ఈ చెక్కుల మంజూరుకి సహకరించిన ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు, సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు వీరబ్రహ్మం,దుంపల శ్రావణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను, చందు పార్టీ సీనియర్ నాయకులు బండమీది తిరుపతి, కర్ణాకర్, ముస్త్యాల కిషన్, సుభాష్ పాల్గొన్నారు.

# కాసింపూర్ లో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,ల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు.అలాగే యూకేజీ ఒకటో తరగతి విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో ప్రీ ప్రైమరీ స్కూల్లో మంజూరు చేసుకోవడం జరిగిందని స్కూల్ కు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్నారు. గ్రామ సర్పంచ్ రామచందర్ నాయక్ ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించకుండా గ్రామ తీర్మానం చేయడంపై ఎంఈఓ అభినందించారు. ఇదే సంకల్పంతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మాధురి దేవి, ఉప సర్పంచ్ రమేష్,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు రాజు,ప్రధానోపాధ్యాయులు సంపత్,ఉపాధ్యాయులు వినోద్, నాగలక్ష్మి, గ్రామ అధ్యక్షులు గోపాల్,గ్రామస్తులు కిషన్, లచ్చి రాం,మోతిరం,మోహన్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు వరం సీఎం సహాయనిధి

- మాజీ సర్పంచ్ భాను ప్రకాశ్ రావు

**సిద్దిపేట /జగదేవపూర్, జులై 2 (వుదయం ప్రతినిధి)**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరమని తీగుల్ మాజీ సర్పంచ్, యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కప్పర భాను ప్రకాశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలానికి చెందిన పలువురు బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కావాలని ఆయనను ఆశ్రయించగా, వెంటనే స్పందించి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించారు. టిపిసిసిరాష్ట్ర అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో మంజూరైన రూ. 1,50,000 విలువైన చెక్కులను, గురువారం ఐదుగురు లబ్ధిదారులకు భాను ప్రకాశ్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, వార్డు సభ్యులు గోవిందు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోహీర్ మండలంలో వాల్టా చట్టానికి తూట్లు

**కోహీర్ జులై 2 (వుదయం ప్రతినిధి )**

కోహీర్ మండలం పరిధిలో ని గ్రామాలలో అటవీ చట్టాలను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా విచ్చలవిడిగా చెట్లు నరికివేస్తున్నరు చెట్లను నరకడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, వ్యాపారులు అక్రమంగా చెట్లను నరికి లారీల ద్వారా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఈ అక్రమ నరికివేతకు సంబంధించి చట్టపరమైన శిక్షలు



**చట్టపరమైన నిబంధనలు**

భారీ జరిమానా మరియు జైలు శిక్ష వాల్టా చట్టం లేదా తెలంగాణ అటవీ చట్టాల ప్రకారం, అనుమతి లేకుండా చెట్లు నరికితే చెట్టు పరిమాణాన్ని బట్టి భారీ జరిమానాతో పాటు నేర తీవ్రతను బట్టి కొన్ని నెలల నుండి కొన్ని సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.నరికిన చెట్టు విలువకు 2 నుండి 5 రెట్లు ఎక్కువ మొత్తాన్ని జరిమానాగా వసూలు చేసే అధికారం అధికారులకు ఉంటుంది. ప్రభుత్వ లేదా ఇతరుల స్థలాల్లో చెట్లు నరికితే దొంగతనం (థెఫ్ట్), ఆస్తి నష్టం (మిసచీఫ్) కింద ఐపీసీ/బీఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు అవుతాయి.వాహనాలు, వాటిని రవాణా చేసే వాహనాలను (లారీలు, ట్రాక్టర్లు) అటవీ శాఖ అధికారులు జప్తు చేస్తారు.మొక్కలు నాటే బాధ్యత నరికిన ప్రతి చెట్టుకు బదులుగా 5 నుండి 10 మొక్కలు నాటి, వాటిని సంరక్షించేలా కోర్టులు లేదా అధికారులు ఆదేశించవచ్చు (కంపెనిశాటోరీ \ ఆఫ్రెస్టేషన్ ).సొంత స్థలంలో ఉన్న చెట్టయినా.. టేకు, ఎర్రచందనం, గంధం వంటి ప్రత్యేక జాతుల చెట్లను నరకాలంటే ఖచ్చితంగా ముందస్తుగా అటవీ శాఖ లేదా రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి.సంబంధిత అధికారులు లారీలను నామమాత్రంగా తనిఖీ చేసి వదిలేయడం వల్లే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, తక్షణమే ఈ అక్రమ రవాణాను అరికట్టాలని స్థానికులు డిమాండ్

# పొలం దున్నుతూ గుండెపోటుతో మృతి చెందిన యువ రైతు

**కెటిదొడ్డి జులై 2 (వుదయం ప్రతినిధి):**



వ్యవసాయ పొలం దున్నుతూ ఓ యువ రైతు మృతి చెందారు. ఈ ఘటన గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని చింతల కుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట గ్రామానికి చెందిన యువరైతు మాల వీరేష్(30) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ పొలం దున్నుతూన్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ యువ రైతుకు భార్య, కూతురు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో చింతలకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**గద్వాల జులై 02 (వుదయం కరస్పాండెంట్)**

గద్వాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల్ మండలం గోనుపాడ్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (CSE), కంప్యూటర్ ప్రోగ్రామింగ్ (CPS), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ECE) బ్రాంచీలలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు తెలిపారు.సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్లు 2026 జులై 4 (శనివారం) ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోనుపాడ్‌లో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ధ్రువపత్రాలు, పాలిసెట్ ర్యాంక్ కార్డు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టి.సి.), స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), ఆదాయ ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోనుపాడ్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్ కోరారు

# సత్యనారాయణపురం తిరిగి 108 అంబులెన్స్ కేటాయింపు

## ప్రజల విజ్ఞప్తి--మీడియా కథనాలతో స్పందించిన అధికారులు



చర్ల, జూలై 2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు 108 అంబులెన్స్‌ను అధికారులు తిరిగి కేటాయించారు. గతంలో ఈ అంబులెన్స్‌ను చర్ల పీహెచ్‌సీకి తరలించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై గ్రామస్తుల వినతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులు, మీడియా కథనాలకు స్పందించిన జిల్లా యంత్రాంగం అంబులెన్స్‌ను తిరిగి ఏర్పాటు చేయడం స్థానికుల్లో ఆనందాన్ని కలిగించింది. గతంలో "అంబులెన్స్ తరలింపుపై అభ్యంతర వ్యక్తం " అనే శీర్షికతో మీడియా సమస్యను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ఆర్.కొత్తగూడెం గ్రామస్తులు అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అంబులెన్స్ లేకపోవడంతో గర్భిణులు, పాముకాటు బాధితులు, గుండెపోటు, ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించలేక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, దానవాయిపేట వార్డు సభ్యురాలు కణితి రజిని, రుంజ రాజా తదితరులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి (డీఎంహెచ్‌వో) వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు ఏపీ 08 ఏ 4821 నంబర్ గల 108 అంబులెన్స్‌ను సత్యనారాయణపురం పీహెచ్‌సీకి పునరుద్ధరించారు. అంబులెన్స్ తిరిగి రావడంపై సత్యనారాయణపురం సర్పంచ్ చిక్కాల గౌతమి, కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, అలాగే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, సత్యనారాయణపురం సర్పంచ్ చిక్కాల గౌతమి, కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణ్, వార్డు సభ్యురాలు కణితి రజిని, కణితి సోనీ, చరపా విజయ్ కుమార్, హెచ్ఈవో బాబురావు, ఎల్‌టీఈ రామకృష్ణ, హెచ్‌వీ తిరుపతమ్మ, ఎన్‌వో అనసూర్య, ఎన్‌వో పద్మ, సిబ్బంది సత్యనారాయణ, దానవాయిపేటకు చెందిన రుంజ రాజా, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ పేరును తొలగించడం చరిత్రను అవమానించడమే



భద్రాచలం 2/7/26 వుదయం ప్రతినిధి మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పేరును మార్చడం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీని అవమానించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా తీవ్రంగా విమర్శించారు. దేశ స్వాతంత్ర్యానికి నాయకత్వం వహించిన మహాత్మాగాంధీ పేరును ప్రజలకు ఉపాధి కల్పించే అత్యంత ముఖ్యమైన సంక్షేమ పథకం నుంచి తొలగించడం చరిత్రను వక్రీకరించే చర్య మాత్రమే కాకుండా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు. గురువారం భద్రాచలంలోని రాఘవనిలయం రెడ్ల సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధిహామీ పథకాన్ని క్రమంగా బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రతి ఏడాది బడ్జెట్‌లో నిధులు తగ్గించడం, కూలీలకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం, రాష్ట్రాల మధ్య వేతనాల్లో తీవ్ర అసమానతలు కొనసాగించడం వల్ల లక్షలాది గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే చట్టం అమల్లో ఉన్నప్పుడు కూలీలకు రాష్ట్రాలవారీగా వేర్వేరు వేతనాలు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉపాధిహామీ చట్టం ప్రకారం పని చేసిన ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన వేతనం, సమయానికి చెల్లింపు, కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం రెవెన్యూ డివిజన్‌కు చెందిన ఐదు గ్రామపంచాయితీలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయడం వల్ల భద్రాచలం ప్రాంతం అనేక విధాలుగా నష్టపోయిందన్నారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి అవసరమైన భూములు లేకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల విస్తరణ, గృహ నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని చెప్పారు. ఆ ఐదు గ్రామపంచాయితీలను వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం సిపిఐ అనేక పోరాటాలు, ధర్నాలు, ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించిందని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తావించకుండా శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భద్రాచలం ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనా అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పారదర్శకంగా ఖర్చు చేసి నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని కోరారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్, వసతి, ట్రాఫిక్ నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని సూచించారు. గోదావరి వరదలు ప్రతి ఏడాది భద్రాచలం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ, అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరదలు వచ్చిన ప్రతిసారీ లోతట్టు ప్రాంతాల ప్రజలు నిరాశ్రయులవుతున్నారని, వారి కోసం శాశ్వత పునరావాస కాలనీలు నిర్మించి ఎత్తైన ప్రాంతాల్లో నివాసాలు కల్పించాలని అన్నారు. 2022 గోదావరి వరదల సమయంలో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం వరద బాధితుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పోడు భూముల సమస్య ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొంటూ, లక్షల ఎకరాలకు అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. తరతరాలుగా నివసిస్తున్న గిరిజనులు, గిరిజనేతర పేదలకు కూడా చట్టబద్ధంగా భూ హక్కులు కల్పించాలని కోరారు. ఆర్ఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు విద్యుత్, సాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించాలని, అటవీశాఖ రైతులను వేధించే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ వంటి ప్రాజెక్టుల ద్వారా స్థానిక రైతులకు ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని అన్నారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే ముందు భద్రాద్రి జిల్లా రైతుల సాగునీటి అవసరాలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదల భూ సమస్యలు, గృహహక్కు, జీవన హక్కుల కోసం వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తున్నాయని, జూలై 6న ''ఛలో హైదరాబాద్'' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ప్రతి పేదవానికి ఇల్లు -- ప్రతి గుడిసెకు పట్టా" అనే నినాదంతో తొమ్మిది వామపక్ష పార్టీలు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నాయని చెప్పారు. ప్రస్తుత రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించేందుకు జూలై 7, 8, 9 తేదీల్లో భద్రాచలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి రెండు రోజులు కమ్మ సత్రంలో, చివరి రోజు రాఘవనిలయం రెడ్ల సత్రంలో ఈ శిక్షణ జరుగుతుందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ శిక్షణా తరగతులను ప్రారంభిస్తారని, మార్క్సిజం, భారత రాజకీయ పరిస్థితులు, ఆర్థిక సంక్షోభం, హిందుత్వ రాజకీయాలు, భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల పాత్ర, సమకాలీన రాజకీయ పరిణామాలు వంటి కీలక అంశాలపై ప్రముఖ నాయకులు, మేధావులు ఉపన్యాసాలు ఇస్తారని వివరించారు. ఈ మూడు రోజుల శిక్షణా శిబిరాలు భవిష్యత్ ప్రజా ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తాయని, జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, విశంశెట్టి పూర్ణచంద్రరావు, ముప్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో బాలికల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఎంపిక ట్రయల్స్ నిర్వహణ



నల్గొండ పట్టణంలోని చర్లపల్లి విపశ్య స్కూల్‌లో గురువారం నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, భావన శ్రీనివాస్ హాజరై ట్రయల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. తెలంగాణ తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలువురు క్రీడాకారులు రాణించడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఇటీవల నార్వేలో జరిగిన హోమ్‌లెస్ సాకర్ వరల్డ్ కప్ పోటీల్లో భారత జట్టుకు నల్గొండకు చెందిన మద్దినాల లావణ్య కెప్టెన్‌గా వ్యవహరించడం విశేషమన్నారు. అలాగే ఇండియన్ ఉమెన్స్ లీగ్--2లో పవిత్ర, నాగశ్రీ, లావణ్య తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ కందికట్ల దాసు, బొడ్డుపల్లి సునీత, మోత్కూరు యాదయ్య, విపశ్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పీఈటీలు, క్రీడాకారిణులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



భద్రాచలం 2/7/26 వుదయం ప్రతినిధి ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం ప్రతి రాజకీయ పార్టీ కార్యకర్త బాధ్యత అని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భద్రాచలంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా అనేది కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకమైన పత్రం అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు. మొత్తం 179 పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రత్యేక బాధ్యతలు తీసుకుని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించాలని కోరారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులందరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదే విధంగా వివాహం, ఉద్యోగం లేదా ఇతర కారణాలతో నివాసం మారిన వారి వివరాలను సక్రమంగా సవరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో అనవసరంగా పేర్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని, మరణించిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మాత్రమే తొలగించేలా ప్రజలకు సహకరించాలని అన్నారు. ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని కార్యకర్తలకు సూచించారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ప్రతి న్యాయమైన ఓటును కాపాడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. పార్టీకి చెందిన బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీలు, మండల నాయకులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సవరణ ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలు, పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పార్టీ నాయకుడు మానే రామకృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను నాయకత్వం గుర్తిస్తుందని, కష్టపడిన వారికి తగిన గౌరవం, అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. రాబోయే కాలం గులాబీ జెండాదేననే విశ్వాసంతో ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలు కీలకమని, ప్రతి బూత్‌లో బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని కమిటీలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కోరారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కేవలం ఎన్నికల ప్రక్రియగా కాకుండా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా చూడాలని అభిప్రాయపడ్డారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా చేయడం ద్వారా రాజ్యాంగ విలువలను కాపాడవచ్చని పేర్కొన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, దరఖాస్తులు నింపడంలో సహకరించాలని సూచించారు. ప్రత్యేకించి యువ ఓటర్ల నమోదు, మహిళల పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఫోటో మార్పులు, ఇతర సాంకేతిక సవరణలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన గడువులను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని నాయకులు సూచించారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని సమావేశంలో పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, ప్రతి గ్రామంలో పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రబోధ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఉడతా రమేష్, సునీల్ కుమార్, వార్డు సభ్యుడు గోపి, గోసుల శ్రీనివాస్, కావూరి సీతామాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, కణితి రాధ, ఎండి ముంతాజ్‌తో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి బూత్‌లో విజయవంతం చేయాలని అందరూ ఏకగ్రీవంగా సంకల్పించారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క అరెస్టును ఖండించిన ఖమ్మం జిల్లా తెరాస కార్యకర్తలు

## ఖమ్మం జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యకర్తలు అరెస్ట్



ఖమ్మం వుదయం బ్యూరో జూలై 2కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క తలపెట్టిన ఉప్పల్ భగాయత్ భూ పోరాటని రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సహకారంతో అడ్డుకొని అరెస్టు చేయడం చాలా దారుణమని ఆ సమయంలో ఆమె కిందపడి గాయపడిన తనను చేతుల మీద లాక్కొని పోవడం మహిళ జాతికే కళంకమని ఈ సంఘటనను ఖమ్మం జిల్లా నుండి గట్టు కరుణ , కిసాన్ నాయక్ , వనం నాగేంద్ర , రఫీ , నవాజ్ , వినోద్ , సురేష్ , త్రివేణి , మణి , ప్రసన్న , నాగమణి లు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు . ఖమ్మం నుంచి సుమారుగా 25 మంది ఈ భూ పోరాటని బయలుదేరారని వారిని కొంతమందిని ఖమ్మంలో , మధ్యలో , హైదరాబాద్ లో అక్కడ అరెస్టు చేశారని పేర్కొన్నారు . కవితక్క చేపట్టిన ధర్మబద్ధమైన దీక్ష లో భాగంగా రక్షణ సేన కార్యకర్తలను ముందస్తుగానే అరెస్టు చేయడం హేయబద్ధమైన చర్య అని అన్నారు . ఒక మహిళ ధర్మబద్ధమైన హక్కులను అడగడానికి వెళ్తే ఇంత దారుణంగా ప్రవర్తించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని , మన సమాజం ఎటు పోతుంది , బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు .

# నలగొండ పట్టణంలో శ్రీ లావణ్య హాస్పిటల ప్రారంభం

## మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూలై 02 నల్లగొండ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లావణ్య హాస్పిటలను ఈరోజు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్,నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు , కాంగ్రెస్ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆల్లి సుభాష్ యాదవ్, రేగటి లింగస్వామి గౌడ్, ఆల్లి మల్లికార్జున్ గార్లతో పాటు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం.. భద్రాచలంలో ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష



భద్రాచలం 2/7/26 వుదయం ప్రతినిధి

రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యంగా భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అత్యాధునిక బ్రెత్ అనలైజర్ యంత్రాల ద్వారా పరీక్షలు నిర్వహించి మద్యం సేవించినట్లు నిర్ధారించిన అనంతరం వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.

పట్టుబడిన ముగ్గురు నిందితులను భద్రాచలం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. రాందాస్ గారి ఎదుట ప్రవేశపెట్టగా, కేసు వివరాలను పరిశీలించిన గౌరవ న్యాయస్థానం ప్రతి ఒక్కరికీ రెండు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం ఎంత తీవ్రమైన నేరమో ఈ తీర్పు మరోసారి స్పష్టం చేస్తుందని పోలీసులు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా వేలాది రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వాటిలో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ అధికారులు పేర్కొన్నారు. ఒక వ్యక్తి నిర్లక్ష్యం కారణంగా మొత్తం కుటుంబాలు విషాదంలో మునిగిపోతున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపడం వల్ల డ్రైవర్ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గిపోతుందని, వేగ నియంత్రణ కోల్పోవడం, ఎదురుగా వచ్చే వాహనాలను సరిగా గుర్తించలేకపోవడం, బ్రేకులు వేయడంలో ఆలస్యం జరగడం వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. ఇటువంటి నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించినట్లయితే స్వయంగా వాహనం నడపకుండా క్యాబ్, ఆటో లేదా కుటుంబ సభ్యుల సహాయం తీసుకోవాలని సూచించారు. కొద్ది నిమిషాల నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగిల్చే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఇకపై మరింత కఠినంగా కొనసాగుతాయని, ముఖ్యంగా రాత్రి వేళల్లో, జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లు, పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల సమయంలో ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు తేలితే కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై జరిమానాలు, జైలు శిక్షలతో పాటు అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ లేదా రద్దు వంటి చర్యలకు కూడా సంబంధిత అధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించే వారికి ఎలాంటి మినహాయింపు ఉండదని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా అని అధికారులు తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, నిర్ణీత వేగ పరిమితులను పాటించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకపోవడం వంటి అంశాలపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా మానుకోవాలని ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు వి[redacted]ప్తి చేశారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని, వాటిని కా[redacted]డేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతర ప్రక్రియగా కొ[redacted]సాగుతాయని తెలిపారు. "డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉ[redacted]డి... మీ కుటుంబాన్ని, మీ ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను స[redacted]క్షితంగా కాపాడండి" అని భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు ప్ర[redacted]లకు మరోసారి పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**బీఎల్ఓ లు ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలి**

**పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలి**

**వైరా పట్టణం, పల్లిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మంవుదయంబ్యూరో, వైరా, జూలై –02: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు. గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో



కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, సూపర్వైజర్లు, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలో వార్డ్ లో ఎవీణూ పనులు ప్రారంభించిన కుంభం



ఈ రోజు భువనగిరి పట్టణం లోని పాలో వార్డ్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఎవీణూ నిధుల నుండి వార్డ్ ల లో పాలో అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగెనపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ వార్డ్ కౌన్సిలర్ లో లాయిక్ అహ్మద్ తుమ్మటి పాండు గుర్రాల సంతోష శ్రీనివాస్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ నజియా రహేమాన్ లాల్ రాజ్ బర్రె జహంగీర్ సాయి యాదగిరి చిక్కుల వెంకటేష్ మజర్ తదితరులు పాల్గున్నారు

## రైతులకు న్యాయం జరిగే వరకు సర్వే చెయ్యనివము అని తెల్చి చెప్పిన రాయగిరి రైతులు



ఈరోజు బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారి మరియు ఆర్డీవో గారి సమక్షంలో రాయగడ్ త్రిబుల్ ఆర్ రైతులు తమరి యొక్క విన్నతులను విన్నపించడం జరిగింది అది ఏమనగా రాయగిరి రైతులు గతంలో ఐదు సార్లు ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమంలో భూములు ఇవ్వడం జరిగింది. కావున ఈసారి త్రిబుల్ ఆర్ రోడ్డుకు తీసుకునే భూములకి గజాల కింద విలువలను కట్టించి తీసుకోగలరని ఎమ్మెల్యే గారికి ఆర్డిఓ గారికి తెలియపరచడం జరిగింది ఎమ్మెల్యే గారు కూడా ఆర్డీవో గారిని కలెక్టర్ గారిని రిక్వెస్ట్ చేసి రైతులు చాలాసార్లు భూములు కోల్పోయినారు రాయగిరి భూములు మార్కెట్ విలువలలో చాలా పెద్ద మొత్తంలో ఉన్నాయి కావున కొద్దిగా ఆలోచించి గజాలలో వచ్చే విధంగా ఏర్పాటు చేయగలరని వారికి కోరనైనది అదే విధంగా రైతులు ఎమ్మెల్యే గారి సమక్షంలో ఆర్డీవో గారి సమక్షంలో రైతులకు నష్టపరిహారము తెలియపరిచిన తర్వాతనే సర్వేకు రావాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఆర్ ఉద్యమకారులు తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార పల్లెర్ల యాదగిరి గడ్డమీద మల్లేష్ అవిషేటి పాండు బల్ల శివశంకర్ కోటాల ఈశ్వరయ్య టేల్జేరి ఐలయ్య సాధనమైన సురేష్ ముద్దం స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలాల రక్షణే ధ్యేయం.. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలి!

**:పాఠశాల ప్రహరీ గోడ ఆక్రమణపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు**



చండూరు, జూలై 2 (వుదయం): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఆస్తులకు రక్షణ కరువైంది. విద్యార్థులకు నిలయంగా మారిన విద్యాసంస్థ ప్రహరీ గోడను ఆక్రమించి, అక్రమంగా మడిగెల (షాపుల) నిర్మాణానికి కొందరు బరితెగించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకు జరుగుతున్న ఈ యత్నాలపై పట్టణ యువకులు నడుం బిగించారు. అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు గురువారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో జరిగిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపులు కోల్పోయిన వ్యక్తులకు ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రత్యామ్నాయంగా మున్సిపల్ షాపులను కేటాయించింది. నెలకు కేవలం ?7,500 లకే ఈ షాపులను అద్దెకు తీసుకున్న సదరు వ్యక్తులు, నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు ?14,000లకు సబ్–లీజుకు ఇస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. సదరు వ్యక్తుల కన్ను ఇప్పుడు ప్రభుత్వ పాఠశాల స్థలంపై పడింది. ఎలాంటి పట్టా పత్రాలు లేకపోయినప్పటికీ, దౌర్జన్యంగా 'గ్రామ కంఠం' భూమిలో ఉన్న హైస్కూల్ ప్రహరీ గోడను తొలగించేందుకు యత్నిస్తున్నారు. పాఠశాల స్థలాన్ని నిస్సిగ్గుగా ఆక్రమించి, అక్కడ అక్రమంగా మడిగెలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కన్నబోయిన నాగరాజు, ఏకాలపు ఆంజనేయులు, గురిజ రమేష్, బెల్లంకొండ వినయ్ తదితర యువకులు డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడాలకు మున్సిపల్ శాఖ నుంచి ఎలాంటి పర్మిషన్లు ఇవ్వకూడదని, తక్షణమే రంగంలోకి దిగి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని వారు అధికారులకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదని యువత హెచ్చరించారు.

## రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీ: చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులు

**:గట్టుప్పల్‌లో త్వరలోనే సహకార సంఘం ఏర్పాటు**




చండూరు– గట్టుప్పల్, జూలై 2 (వుదయం): రైతు సేవా సహకార సంఘం చండూరు– తేరట్పల్లి బ్రాంచ్ గోడౌన్‌లో గురువారం యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంఘం చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు యూరియా బస్తాలను అందించి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ.. సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా యూరియాను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. యూరియా కోసం ముందస్తుగా బుక్ చేసుకున్న రైతులందరూ ఎలాంటి తొందరపాటు పడకుండా, సీరియల్ పద్ధతిలో (వరస క్రమంలో) తమకు కేటాయించిన కోటాను తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క రైతుకూ యూరియా అందుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో త్వరలోనే గట్టుప్పల్ మండల కేంద్రంలో నూతనంగా 'ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం' (ాూజూ) ఏర్పాటు చేయబోతున్నామని చైర్మన్ ఈ సందర్భంగా రైతులకు తీపి కబురు అందించారు. ఈ సంఘం అందుబాటులోకి వస్తే స్థానిక రైతులకు సేవలు మరింత చేరువవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు అచ్చన శ్రీనివాసు, బాణావత్ గాన్సీరామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోదుగు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీటీసీ నామన గోపాల్, గట్టుప్పల్ సర్పంచ్ నామని జగన్నాథం, తేరట్పల్లి సర్పంచ్ సింగం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని శివరాం, మాధగాని సత్తయ్యతో పాటు పెద్ద ఎత్తున స్థానిక రైతులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకు ప్రత్యేక సమగ్ర సవరణ



భద్రాచలం, జూలై 2 (వుదయం ప్రతినిధి): భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ––2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే వెన్నెముక అని, ప్రతి అర్హుడైన పౌరుని పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో ఉండేలా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి సందేహానికి సమాధానం అందించేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు, వయస్సు లేదా ఇతర వ్యక్తిగత వివరాల సవరణ, ఫోటో మార్పు, ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో తెలుసుకోవడం, ఇతర నియోజకవర్గాల నుండి పేరు బదిలీ, మరణించిన వారి పేర్ల తొలగింపు, ద్వంద్వ నమోదుల తొలగింపు వంటి అన్ని అంశాలపై పూర్తి సమాచారం పొందవచ్చని వివరించారు. ప్రజలు తమకు ఏవైనా సందేహాలు ఉంటే కార్యాలయ పని వేళల్లో 90140 49749 నంబర్‌కు ఫోన్ చేసి నేరుగా అధికారుల నుండి సమాచారం పొందవచ్చని తెలిపారు. అవసరమైతే భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను ప్రత్యక్షంగా సంప్రదించి అవసరమైన దరఖాస్తు విధానం, సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ప్రక్రియ వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని వదులుకోకుండా ఓటరుగా నమోదు కావాలని ఆయన ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని, దానిని వినియోగించుకోవడానికి ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు కూడా తమ పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, ఇంటి చిరునామా, వయస్సు, లింగం, ఫోటో తదితర వివరాలను ఒకసారి పరిశీలించాలని సూచించారు. ఏవైనా తప్పులు గానీ, అక్షర దోషాలు గానీ, చిరునామా మార్పులు గానీ ఉంటే వెంటనే సవరించుకోవాలని అన్నారు. సకాలంలో సవరణలు చేయించుకుంటే భవిష్యత్తులో ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని తెలిపారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తున్నారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అవసరమైన గుర్తింపు పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రాలు, వయస్సు ధ్రువపత్రాలు తదితరాలను చూపించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇచ్చే సమాచారం ఆధారంగానే ఓటరు జాబితా మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా ఉండడం వల్ల ఎన్నికల సమయంలో ఓటు హక్కును ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకోవచ్చని చెప్పారు. ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, యువతకు కూడా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రతి ఇంటిలో అర్హులైన వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, తప్పులులేని, సమగ్ర ఓటరు జాబితాను అందించడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కూడా అదే స్థాయిలో సహకరిస్తే భద్రాచలం నియోజకవర్గంలో ఆదర్శవంతమైన ఓటరు జాబితా రూపొందుతుందని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీసీఎం శ్రీ రామ గణేశ చారిటబుల్ సొసైటీ గౌరవ అధ్యక్షుడిగా ఖంబంపాటి సురేష్ నియామకం

**భక్తి, సేవ, పారదర్శకతతో సమాజ సేవే లక్ష్యం –– సంస్థ ప్రతినిధులు**



భద్రాచలం 2/7/26 వుదయం ప్రతినిధి భక్తి, ధర్మం, సేవ, సమాజ శ్రేయస్సు అనే ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటైన బీసీఎం శ్రీ రామ గణేశ చారిటబుల్ సొసైటీ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సంస్థకు మార్గదర్శకత్వం వహించే ఉద్దేశంతో మొత్తం 11 మంది గౌరవ అధ్యక్షులను నియమించనున్నట్లు ప్రకటించిన సొసైటీ, తొలి దశలో భద్రాచలానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు, ప్రజానాయకుడు శ్రీ ఖంబంపాటి సురేష్ గారిని గౌరవ అధ్యక్షుడిగా నియమించింది. శ్రీరాముడు, శ్రీ గణపతి దివ్య ఆశీస్సులతో ఏర్పడిన ఈ సేవా సంస్థ భక్తి, ఐక్యత, సేవ అనే విలువలను సమాజంలో మరింత బలపరిచేందుకు కృషి చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేవుని పేరుతో నిర్వహించే ప్రతి కార్యక్రమం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ఉండాలని, సేవా కార్యక్రమాలు భక్తుల భాగస్వామ్యంతో పారదర్శకంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఖంబంపాటి సురేష్ గారు వ్యాపార, సామాజిక రంగాల్లో విశేష సేవలందించిన నాయకుడిగా అందరికీ సుపరిచితులు. ఆయన కిరాణా వర్తకుల సంఘం అధ్యక్షుడిగా వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయడమే కాకుండా, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శిగా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. అలాగే ఆర్య వైశ్య సంఘ నాయకుడిగా సామాజిక ఐక్యత, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించారు. ఆయన నిజాయితీ, సేవాభావం, బాధ్యతాయుత నాయకత్వం, సమాజం పట్ల అంకితభావం కారణంగానే గౌరవ అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, భక్తులు దేవునిపై విశ్వాసంతో సమర్పించే ప్రతి రూపాయి పవిత్రమైనదని, దానిని అత్యంత బాధ్యతతో వినియోగించడం తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. దేవుని పేరుతో ప్రజల నుంచి సేకరించే నిధులను వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా పూర్తిగా ధార్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలకే వినియోగిస్తామని తెలిపారు. అలాగే, ప్రతి రూపాయికి లెక్కలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని, సంస్థ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో సంపూర్ణ పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తామని వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో శ్రీరామ నవమి, వినాయక చవితి వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వృద్ధులకు సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల నాటడం వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా ఖంబంపాటి సురేష్ గారు మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టడం, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను ప్రోత్సహించడం, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం తన ప్రధాన కర్తవ్యంగా భావిస్తానని చెప్పారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన భక్తి అనేది కేవలం విరాళాల సేకరణలో లేదని, ఆ నిధులను ఎంత నిజాయితీగా, పారదర్శకంగా ప్రజల సంక్షేమానికి వినియోగిస్తున్నామన్న దానిలోనే ఉందని పేర్కొన్నారు. భక్తి, సేవ, ఐక్యత, ధర్మం అనే నాలుగు స్తంభాలపై బీసీఎం శ్రీ రామ గణేశ చారిటబుల్ సొసైటీ తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, వ్యాపారవేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, సామాజిక సేవకులు, భక్తులు పాల్గొని ఖంబంపాటి సురేష్ గారికి అభినందనలు తెలియజేస్తూ, సంస్థ చేపట్టనున్న సేవా కార్యక్రమాలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం ప్రాంతంలో ధార్మిక సేవతో పాటు సామాజిక సేవకు కొత్త దిశను చూపించే సంస్థగా బీసీఎం శ్రీ రామ గణేశ చారిటబుల్ సొసైటీ ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.

## సాంకేతిక విద్యతో స్వర్ణ భవిష్యత్తుకు తొలి అడుగు

**ఐటీఐ తొలి విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**జూలై 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదు అవకాశం –– అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**ఆర్ఐటీఐ భద్రాచలం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు పిలుపు**

భద్రాచలం/బూర్గంపాడు, జూలై 2 (వుదయం ప్రతినిధి): ఉపాధి ఆధారిత సాంకేతిక విద్యను అభ్యసించి స్వయం ఉపాధి లేదా ప్రముఖ పరిశ్రమల్లో ఉద్యోగాలను పొందాలనుకునే యువతకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మంచి అవకాశాన్ని కల్పించింది. 2026 ఆగస్టు విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐలు), అధునాతన సాంకేతిక శిక్షణా కేంద్రాలలో మొదటి విడత ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జాతీయ వృత్తి శిక్షణ మండలి విధానంలో నిర్వహించే ఇంజినీరింగ్, ఇంజినీరింగ?్టతర కోర్సుల్లో ప్రవేశాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఆధునిక సాంకేతిక కోర్సులు విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తయారీ ప్రక్రియ నియంత్రణ, స్వయంచాలక సాంకేతిక నిపుణులు, వర్చువల్ విశ్లేషణ మరియు రూపకల్పన, కంప్యూటర్ ఆధారిత యంత్ర నిర్వహణ, పారిశ్రామిక రోబోటిక్స్, డిజిటల్ తయారీ, విద్యుత్ వాహనాల మరమ్మతు, ఇంజినీరింగ్ రూపకల్పన వంటి అత్యాధునిక కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పరిశ్రమలు, తయారీ సంస్థలు, ఆటోమొబైల్, విద్యుత్, యంత్రాల తయారీ రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతుందని తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ అసలు ధ్రువపత్రాల ఆధారంగా నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి విడత నమోదు గడువును జూలై 10 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదైన అభ్యర్థులకు ప్రతిరోజూ మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల మొబైల్ ఫోన్‌కు సంక్షిప్త సమాచార సందేశం పంపిస్తారని, అందువల్ల దరఖాస్తు సమయంలో సరైన మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు.

✓ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం పదో తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, ఒకటి నుంచి పదో తరగతి వరకు బోనాఫైడ్ ధ్రువపత్రాలు, బదిలీ ధ్రువపత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలు, వాటి ప్రతులతో హాజరు కావాలని సూచించారు.

# కూలుతున్న దుకాణాలు.. కుంగిపోతున్న చిరు వ్యాపారులు

- 100 అడుగుల రహదారి విసరణతో జీవనోపాధిపై ముప్పు (వుదయం)
- అభివృద్ధితో పాటు పునరావాసం, పలహారం కల్పించి మంథని వ్యాపారాన్ని కాపాడాలని విజ్ఞప్తి

**మంథని, జూలై 2 (వుదయం ప్రతినిధి):**
మంథని పట్టణంలో చేపడుతున్న 100 అడుగుల రహదారి విస్తరణ పనులు భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడనున్నప్పటికీ, మరోవైపు దశాబ్దాలుగా వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వందలాది మంది చిరు వ్యాపారులు, నివాస గృహాల యజమానుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.
బొక్కల వాగు వంతెన నుంచి ఆర్టీసీ బస్ డిపో వరకు చేపడుతున్న రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అనేక దుకాణాలు, కొన్ని నివాస గృహాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో తమ జీవనాధారాన్ని, నివాసాలను కోల్పోతామనే ఆందోళనలో ప్రజలు ఉన్నారు.
మంథని పట్టణానికి ప్రధాన వాణిజ్య కేంద్రంగా పేరొందిన ఈ ప్రాంతంలో అనేక కుటుంబాలు చిన్నచిన్న దుకాణాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. రహదారి విస్తరణ కారణంగా దుకాణాలు కోల్పోతే కుటుంబ పోషణతో పాటు ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతింటుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అంతేకాకుండా, అనేక మంది వ్యాపారులు తమ దుకాణాలను ఆధారంగా చేసుకుని బ్యాంకులు, సహకార సంఘాలు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు తీసుకున్నారు. ఆ రుణాలకు రోజువారీ, వారానికోసారి, నెలవారీ కిస్తీలు చెల్లిస్తూ వస్తున్నారు. దుకాణాలు కోల్పోతే ఆదాయం నిలిచిపోవడంతో రుణాల చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇది కేవలం వ్యాపార నష్టానికే పరిమితం కాకుండా పిల్లల చదువులు, కుటుంబ వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, నిత్యావసర ఖర్చులు భరించడం కూడా కష్టసాధ్యమవుతుందని వ్యాపారులు వాపోతున్నారు. అద్దె భవనాల్లో వ్యాపారం నిర్వహిస్తూ, అదే భవనాల్లో నివసిస్తున్న కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ఇప్పటికే జిల్లాల పునర్విభజన అనంతరం మంథనికి వ్యాపారపరంగా గణనీయమైన ప్రభావం పడిందని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. గతంలో మల్హర్‌రావు, కాటారం, మహదేవ్‌పూర్, ముత్తారం తదితర తూర్పు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు మంథనికి వచ్చి కొనుగోళ్లు నిర్వహించేవారని, జిల్లాల విభజన తర్వాత ఆ రాకపోకలు తగ్గిపోవడంతో వ్యాపారాలు మందగించాయని వారు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం కూడా మంథని మార్కెట్‌పై ఆధారపడి పరిసర గ్రామాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు కొనుగోళ్ల కోసం వస్తుంటారు. ఈ చిరు వ్యాపారులే మంథని మార్కెట్‌కు జీవం పోస్తూ పట్టణ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**చిరు వ్యాపారులపై తీవ్ర ప్రభావం**
రోడ్డు విస్తరణతో కేవలం పెద్ద దుకాణాలే కాదు, రోజువారీ జీవనోపాధిపై ఆధారపడిన వందలాది మంది చిరు వ్యాపారులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. పూలు విక్రయించే వారు, పాల విక్రేతలు, చికెన్ సెంటర్లు, చేపల వ్యాపారులు, కూరగాయల విక్రేతలు, చిరు బట్టల వ్యాపారులు, బొమ్మల దుకాణాలు, ప్లాస్టిక్ వస్తువుల విక్రేతలు, అద్దాల దుకాణాలు, చిన్నచిన్న జనరల్ స్టోర్లు, చెప్పుల దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, టీ



దుకాణాలు, మొబైల్ రిపేర్ షాపులు, స్టేషనరీ దుకాణాలు, సెలూన్లు, చిన్న హోటళ్లు మాత్రమే కాకుండా, రోడ్డు పక్కన ఉన్న పంచర్ షాపులు, రెక్సిన్ వర్కులు, పిండి మిల్లులు, వెల్డింగ్, మెకానిక్ షాపులు, ఇతర చేతివృత్తులపై ఆధారపడిన చిన్న వ్యాపారులు కూడా తమ వ్యాపార స్థలాలను ఖాళీ చేసి వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.
ఇప్పటికే కూరగాయల వ్యాపారులను తాత్కాలిక మార్కెట్‌కు తరలించినప్పటికీ, మిగిలిన అనేక మంది చిన్న వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు అందుబాటులో లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణంలో వ్యాపారాలకు అనువైన దుకాణాలు, గదులు కూడా సులభంగా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో కొందరు వ్యాపారులు వ్యాపారాలను పూర్తిగా నిలిపివేయాల్సి వస్తుండగా, మరికొందరు పట్టణంలోని వేర్వేరు ప్రాంతాలకు చెల్లాచెదురుగా వెళ్లిపోతున్నారు.
రోడ్డు విస్తరణలో భాగంగా మూడు నెలల గడువు ఇచ్చినప్పటికీ, అంత తక్కువ సమయంలో కొత్త స్థలం వెతుక్కొని మళ్లీ వ్యాపారాన్ని నిలబెట్టుకోవడం సాధ్యం కాదని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలుగా ఏర్పరుచుకున్న వినియోగదారులను కోల్పోయి కొత్త ప్రాంతంలో తిరిగి వ్యాపారం ప్రారంభించడం ఆర్థికంగా ఎంతో భారమని వారు చెబుతున్నారు.వ్యాపారులు ఒకేచోట లేకపోవడంతో వినియోగదారులు కూడా అవసరమైన వస్తువుల కోసం ఒక దుకాణం నుంచి మరో దుకాణానికి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇది మంథని ప్రధాన మార్కెట్ రద్దీని, వాణిజ్య చైతన్యాన్ని తగ్గించే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు.

**చెల్లాచెదురవుతున్న మంథని వ్యాపారం**
గతంలో ఒకేచోట కళకళలాడిన మంథని మార్కెట్ ప్రస్తుతం చెల్లాచెదురవుతోంది. కూరగాయల వ్యాపారులను ఒకేచోట తాత్కాలిక మార్కెట్‌లో ఏర్పాటు చేసినప్పటికీ, మిగతా చిరు వ్యాపారులు, సేవారంగ వ్యాపారులు వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోవాల్సి వస్తోంది. దీంతో వినియోగదారులు కూడా ఒకేచోట అన్ని వస్తువులు కొనుగోలు చేసే అవకాశం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది భవిష్యత్తులో మంథని వాణిజ్య వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

**నివాస గృహాలపైనా ప్రభావం**
ఈ రహదారి విస్తరణతో వ్యాపార సంస్థలే కాకుండా కొన్ని నివాస గృహాలు కూడా ప్రభావితమవుతున్నాయి. కొందరు తమ ఇళ్లను పూర్తిగా కోల్పోవాల్సి వస్తుండగా, మరికొందరు ఇంటిలో కొంత భాగాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో కుటుంబాలు ప్రత్యామ్నాయ నివాసాల కోసం వెతుక్కోవాల్సిన



పరిస్థితులు తలెత్తుతున్నాయి.

**రోడ్డు విస్తరణతో లాభాలివే...**
100 అడుగుల రహదారి పూర్తయితే మంథని పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు భారీ వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయి. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పట్టణం విస్తరించే అవకాశం ఉంటుంది. కొత్త పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, భూముల విలువ పెరగడం, పట్టణ సౌందర్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు కలిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

**నష్టాలూ అంతే తీవ్రం...**
మరోవైపు వందలాది మంది చిరు వ్యాపారులు జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి నెలకొంది. బ్యాంకు రుణాలు, ఫైనాన్స్ కిస్తీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. పిల్లల చదువులు, కుటుంబాల వైద్యం, ఇంటి అద్దెలు, ఉద్యోగుల జీతాలు వంటి బాధ్యతలు నిర్వహించడం కష్టతరమవుతుందని వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా మెడికల్ షాపులు, కిరాణా దుకాణాలు, నిత్యావసర వస్తువుల దుకాణాలు తాత్కాలికంగా మూతపడితే ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగే ప్రమాదం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మున్సిపల్, విద్యుత్ శాఖల ఆదాయంపైనా ప్రభావం**
100 అడుగుల రహదారి విస్తరణలో భాగంగా దాదాపు 30 నుంచి 40 దుకాణాలు పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో మున్సిపల్ ఆదాయంపైనా ప్రభావం పడే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ దుకాణాల నుంచి ప్రతి నెలా అద్దెలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇతర పన్నుల రూపంలో మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు.అదే విధంగా ఈ దుకాణాల ద్వారా ప్రతి నెలా విద్యుత్ వినియోగానికి చెల్లించే కరెంటు బిల్లుల రూపంలో విద్యుత్ శాఖకు వచ్చే ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. దుకాణాలు పూర్తిగా తొలగిపోవడం లేదా చాలా కాలం మూతపడడం వల్ల మున్సిపల్ ఆదాయంతో పాటు విద్యుత్ శాఖకు కూడా ఆర్థిక ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.
ప్రభావిత వ్యాపారులకు తక్షణమే ప్రత్యామ్నాయ దుకాణాలు, తాత్కాలిక వ్యాపార సముదాయం ఏర్పాటు చేసి వ్యాపారాలు నిరంతరంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటే మున్సిపాలిటీ, విద్యుత్ శాఖలకు కలిగే ఆదాయ నష్టాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని పలువురు సూచిస్తున్నారు.

**అభివృద్ధికి సహకరిస్తూనే... మనోవేదనలో వ్యాపారులు**





రోడ్డు విస్తరణకు సహకరిస్తూ చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను తొలగిస్తున్నప్పటికీ, తమ జీవితకాల శ్రమతో నిలబెట్టుకున్న వ్యాపారాలు కళ్లముందే కూలిపోతుండటంతో లోలోపల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.
"అభివృద్ధిని మేమెప్పుడూ వ్యతిరేకించలేదు... కానీ మా కుటుంబాల భవిష్యత్తు ఏమవుతుంది?" అనే ప్రశ్న వారిని వెంటాడుతోంది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తూనే, తమ జీవనోపాధికి కూడా భరోసా కల్పించాలని వారు వేడుకుంటున్నారు.చిరు వ్యాపారులకు భరోసా కల్పించి, వారికి ప్రత్యామ్నాయ వసతులు కల్పిస్తే మంథని మళ్లీ వాణిజ్యపరంగా కళకళలాడుతుందని, పరిసర గ్రామాల నుంచి మరింత మంది ప్రజలు కొనుగోళ్ల కోసం వచ్చి పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. లేకపోతే ఇప్పటికే మందగించిన మంథని వ్యాపారం మరింత క్షీణించి పట్టణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి కోసం రహదారి విస్తరణ ఎంత అవసరమో, ఆ అభివృద్ధి భారాన్ని మోస్తున్న చిరు వ్యాపారులు, నివాస గృహాల యజమానులను ఆదుకోవడం కూడా అంతే అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు విస్తరణతో నష్టపోయే ప్రతి వ్యాపారికి, ప్రభావిత కుటుంబానికి పునరావాసం, తగిన పరిహారం, ప్రత్యామ్నాయ వ్యాపార స్థలం, సమగ్ర తాత్కాలిక వ్యాపార సముదాయం, రుణాల పునర్వ్యవస్థీకరణ, నిత్యావసర సేవల కొనసాగింపుకు ప్రత్యేక ప్రణాళిక వంటి చర్యలు చేపట్టినప్పుడే మంథని అభివృద్ధి నిజమైన ప్రజా అభివృద్ధిగా నిలుస్తుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మంథనిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, ఆ అభివృద్ధికి బలమైన పునాది అయిన చిన్న వ్యాపారులను కాపాడితేనే పట్టణం భవిష్యత్తులో మరింత వాణిజ్యపరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## మంథని గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత

**మంథని, జూలై 2 (వుదయం ప్రతినిధి)**
మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన కొమురయ్య గోదావరి నదిలో స్నానం చేస్తూ గల్లంతైన ఘటన విషాదాంతమైంది. దాదాపు 20 గంటల పాటు సాగిన గాలింపు అనంతరం గజ ఈతగాళ్లు ఆయన మృతదేహాన్ని వెలికితీశారు.
వివరాల్లోకి వెళ్తే, బుధవారం కొమురయ్య గోదావరిలో స్నానం చేసేందుకు నీటిలోకి దిగగా, నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు తొలుత అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బెస్తపల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల బృందాన్ని అప్రమత్తం చేశారు.మంథని పోలీస్ స్టేషన్ ఎస్సై సమాచారంతో స్పందించిన బెస్తపల్లి సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ గంగపుత్ర ఆధ్వర్యంలోని గజ ఈతగాళ్ల బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గోదావరిలో తీవ్రంగా గాలింపు చేపట్టింది. దాదాపు 20 గంటలపాటు నిరంతర శ్రమ అనంతరం కొమురయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.ఈ గాలింపు కార్యక్రమంలో అరిపల్లి శ్రీనివాస్ , బోరె పోచమల్లయ్య , మెడి పోచయ్య, ఉట్నూరి లింగయ్య, మెడి నర్సయ్య , కునారపు వెంకటేష్ , తోకల రాజయ్య , మండి సతీష్, బోరె లక్ష్మన్ , ధర్మాజీ లింగయ్య, గుమ్ముల రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

**మంథని, జూలై 2 (వుదయం ప్రతినిధి):**
మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య సేవల అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కొండ శ్రీధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పేషెంట్లు, వారి సహాయకులను అడిగి తెలుసుకున్నారు.ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని అన్ని వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున అవసరమైన మందులను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే, రక్త పరీక్షలకు రూ.20 వసూలు చేస్తున్న అంశంపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి, త్వరలోనే ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.రానున్న రోజుల్లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడతామని డీసీహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్ తెలిపారు.ఈ తనిఖీలో డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ జూనియర్ అసిస్టెంట్ అమలతో పాటు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల వాతావరణాన్ని తలపించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ హౌస్ ఎలక్షన్స్

**కరీంనగర్ జూలై 02 (వుదయం ప్రతినిధి):**
కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ప్రజాస్వామ్యబద్ధంగా & ఎన్నికల వాతావరణ తలపించే విధంగా నిర్వహించినటువంటి హౌస్ ఎలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలో అత్యుత్తమ ఓట్లు రావడానికి చాలా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రాంగణంలో హౌజ్ ఎలక్షన్స్ పురస్కరించుకొని వివిధ విభాగాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.పాఠశాలలోని విద్యార్థులను సరస్, తేజస్ లక్ష్య, ధ్రువ హౌస్ విద్యార్థులుగా విభజించబడ్డారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవరించడమే కాకుండా ప్రజల యొక్క అభివృద్ధి సైతం ఓట్ల మీద ఆధారపడి ఉంది అని గుర్తు చేశారు.ఓటు హక్కు చాలా విలువైనదని మరియు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బాధ్యతయుతమైన ప్రతినిధులను ఎన్నుకోవాలని వారు చెప్పారు. అది పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉన్నదని మరియు ఓటు హక్కు ద్వారా ఎంపిక చేసుకొని వారికి కావాల్సిన వనరులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.పాఠశాలలోని వివిధ విభాగాలకు ఎన్నికలు నిర్వహించడం ఒక గొప్ప సాంప్రదాయమని. తెలుపుతూ ఈ సాంప్రదాయాన్ని పాటిస్తూ విద్యార్థులకు నమ్మకాన్ని పెంపొందించాలని వారు చెప్పారు. ఎన్నికల ప్రక్రియను నరేందర్ రెడ్డి పర్యవేక్షించారు మరియు

**ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవరించడమే కాకుండా ప్రజల యొక్క అభివృద్ధి సైతం ఓట్ల మీద ఆధారపడి ఉంది అని గుర్తు చేశారు.ఓటు హక్కు చాలా విలువైనదని మరియు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బాధ్యతయుతమైన ప్రతినిధులను ఎన్నుకోవాలని వారు చెప్పారు. అది పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉన్నదని మరియు ఓటు హక్కు ద్వారా ఎంపిక చేసుకొని వారికి కావాల్సిన వనరులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. పాఠశాలలోని వివిధ విభాగాలకు ఎన్నికలు నిర్వహించడం ఒక గొప్ప సాంప్రదాయమని. తెలుపుతూ ఈ సాంప్రదాయాన్ని పాటిస్తూ విద్యార్థులకు నమ్మకాన్ని పెంపొందించాలని వారు చెప్పారు.**

పోటీదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అందరూ చాలా ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితాలను త్వరలో ప్రకటించడం జరుగుతుందని మరియు ప్రమాణ స్వీకారం చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పోటీదారులందరూ వారి గుర్తులను ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించక పోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం..

### . పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం**
**పెద్దపల్లి, జూలై-02 (వుదయం ప్రతినిధి)**
పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు.
గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపుల





పల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు.అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.
సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## జైన గ్రామంలో ఘనంగా రోడ్డు మైసమ్మ పూజలు

**ధర్మపురి జూలై 02 (వుదయం ప్రతినిధి)**
జైన గ్రామ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో రోడ్డు మైసమ్మ పూజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ కుంట సాయికుమార్ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, గ్రామానికి ఎలాంటి కీడు జరగకుండా, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజాప్రతి నిధులు,నాయకులు,ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు, రైతులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు

**. ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్**
**పెద్దపల్లి, జూలై 02 (వుదయం ప్రతినిధి)**
జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), ఏటీసీలలో 202627 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,

ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, https://iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్‌లను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని ఆధార్‌లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్‌సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు.
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్‌స్‌మన్ సివిల్, కోపా, ఏటీసీ ట్రేడ్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, సీఎన్‌సీ మెషీనింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ,ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని, రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వెల్లంపల్లి పాఠశాలకు పూర్వవైభవం.. సర్పంచ్ బండి స్వామి కృషితో పునఃప్రారంభం



**డీఈఓ రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**
**మల్హర్‌రావు, జూలై 2 (వుదయం ప్రతినిధి):**
మల్హర్‌రావు మండలం తాడిచెర్ల గ్రామ పరిధిలోని వెల్లంపల్లి ప్రాథమిక పాఠశాల సర్పంచ్ బండి స్వామి ప్రత్యేక చొరవతో తిరిగి పునఃప్రారంభమైంది. బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రాజేందర్, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) లక్ష్మణ్ బాబు, సర్పంచ్ బండి స్వామి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను తిరిగి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



డీఈఓ రాజేందర్ మాట్లాడుతూ, మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించడం అభినందనీయమని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిరంజన్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.